**పత్రికాప్రకటన** **కాకినాడ, ఫిబ్రవరి 15, 2020.**

కాకినాడలో 100 పడకల ఇఎస్ఐ హాస్పటల్ నిర్మాణం కొరకు 110 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే ఆసుపత్రి శంఖుస్థాపన కార్యక్రమం చేయడం జరుగుతుందని కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి వంగా గీత అన్నారు. శనివారం కలక్టర్ కార్యాలయంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి హెచ్.డి.ఎస్. సమావేశం జిల్లా కలక్టర్ శ్రీ డి.మురళీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కాకినాడ సిటీ ఎంఎల్ఏ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమంట్ సభ్యులు వంగా గీత మాట్లాడుతూ కాకినాడ సిటీ ఎంఎల్ఏ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి కలిసి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచడమే కాకుండా డాక్టర్లు మరింత సేవ చేయడానికి అవకాశం ఉండే విధంగా చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. **కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఓ.పి. శాతం పెరుగుతున్నప్పటికీ డాక్టర్లు, పేరా మెడికల్ సిబ్బంది అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా యం.పి. వంగా గీత ప్రత్యేకంగా అభినందించారు.**

ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సమకూర్చుచున్న అంబులెన్స్ ల్లో మినీ ఆపరేషన్ థియేటర్ ఉండేలా చూడాలన్నారు. దీనీ వలన ఎమర్జెన్సీ పేషంట్ల ప్రాణాలను కాపాడడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో వీధి కుక్కల గురించి చర్చించడం జరిగింది. పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వంగా గీత మాట్లాడుతూ కాకినాడ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో వీధికుక్కలు విపరీతంగా పెరిగాయని వాటిని నియంత్రించే విధంగా బ్లూక్రాస్ మరియు స్వచ్ఛంద సేవా సంస్థలతో మాట్లాడాలన్నారు. శాసన సభ్యులు డి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కుక్కలకు పిల్లలు పుట్టకుండా శస్త్ర చికిత్స చేసిన తరువాత ఇన్ ఫెక్షన్ సోకకుండా 6 నుండి 7 రోజులు శుభ్రమైన ప్రదేశంలో ఉంచాలని, తమ వంతు బాధ్యతగా వాటికి సరైన ప్రదేశాన్ని గుర్తించి అవి శస్త్ర చికిత్స నుండి కోల్కునేంత వరకు అన్ని విధాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా కలక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో నగరంలోని ఏఏ ప్రాంతాల నుండి ఎక్కువ కుక్క కాటు సంభవించుచున్నాయో నివేదిక ఇవ్వాలని, దానికి అనుగుణంగా స్వచ్ఛంద సంస్థలతో నగర పాలక సంస్థ వారు చర్చించి తగు చర్యలు తీసుకుంటారన్నారు. అదే విధంగా అల్పాహారం బండ్లు పెట్టుకునే వారు చెత్తను రోడ్ల పైపడకుండా ఒక డబ్బాలో వేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ ఆహార పదార్ధాలను వేయకుండా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమీషనర్ కె.రమేష్ ను ఆదేశించారు. కాకినాడ జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రాఘువేంద్రరావు

మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు పనిచేసే పిఆర్ఓలు అవసరమని లోగడ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కన్నబాబు కూడా సూచించారని తెలిపారు. దీని పై జిల్లా కలక్టర్ మాట్లాడుతూ బాక్ లాగ్ పోస్టుల క్రింద పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, వారిలో ముగ్గురిని ప్రభుత్వ ఆసుపత్రిలో పిఆర్ఓలుగా నియమించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వారికి సరైన శిక్షణ ఇవ్వాలని జిల్లా కలక్టర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కోరారు. డా. రాఘవేంద్రరావు అజెండా లోని ముఖ్య అంశాలను కమిటీ ముందుకు పెడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మొత్తం 52 వెంటిలేటర్లు ఉన్నాయని, వాటిలో 12 వెంటిలేటర్లకు మరమ్మత్తులు వచ్చాయని, వాటిని రిపేర్ చేయించుటకు అనుమతించాలని కోరారు. ఈ విషయమైకమిటీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు వంగాగీత మాట్లాడుతూ మరిన్ని వెంటిలేటర్లు ప్రభుత్వాసుపత్రికి కల్పించడానికి మరీ ధర ఎక్కువ కాకుండాఉండే వెంటిలేటర్ల గురించి వాకబు చేసి ప్రతిపాదనలు ఇస్తే యం.పి . ల్యాడ్స్ క్రింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కలక్ట ర్ మాట్లాడుతు డాక్టర్లతో కమిటీ ఏర్పాటు చేసుకుని వెంటిలేటర్లు సరఫరా చేసే కంపెనీ ప్రతినిధులతో చర్చించి, సీరియస్ కని, చిన్న చిన్న సమస్యలు ఉన్న రోగులకు వాడే విధంగా చూచుటకు శిఫార్సులను కమిటీ ముందు ఉంచాలన్నారు. కమిటీ 12 వెంటీలేటర్ల మరమ్మత్తుకు అనుమతి తెలిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో 5 కంప్యూటర్ల కొనుగోలు కొరకు కమిటీ ఆమోదం తెలిపింది. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బొడ్డు వెంకట రమణ మూర్తి మాట్లాడుతు జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి ఆసుపత్రి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అలాగే ఇంకో సభ్యురాలు ప్రభావతి మాట్లాడుతూ కుక్కల నియంత్రణకు కొన్ని సూచనలు ఇచ్చారు. అలాగే సభ్యులు పిడియాట్రిక్ విభాగానికి తగు సూచనలు ఇచ్చారు.అదే విధంగా కమిటీ 2019 జూలై 23వతేదీన జరిగిన కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల పై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ పై సమీక్షించారు.

ఈ సమావశంలో ఆర్.యం.సి. ప్రిన్సిపల్ డా,.బాబ్జి, డాక్టర్లు, ప్రొఫెసర్లు, పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )